# సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 సోమవారం 18 మే 2026


## “నా దేశం - నా బాధ్యత”కు “తొట్ల” తోడు.

**మోడీ పిలుపుతో...ఎలెక్ట్రిక్ వాహనంలో కొనుగోలు చేసి, ప్రయాణించిన జనసేన నాయకులు తొట్ల గంగాధర్.**

పుట్టపర్తి, మే 17 సీమ వార్త



ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న ఇంధన సంక్షోభం పరిస్థితుల్లో ఇంధన పొదుపు లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన “నా దేశం - నా బాధ్యత” పిలుపుకు స్పందిస్తూ జనసేన పార్టీ పుట్టపర్తి నాయకులు తొట్ల గంగాధర్ ఎలక్ట్రిక్ వాహనం కొనుగోలు చేసి, ప్రయాణించి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా తొట్ల గంగాధర్ మాట్లాడుతూ దేశంలో నెలకొన్న ఇంధన కొరత సమస్య అధికమించడానికి, అలాగే పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం నివారించవచ్చు అని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన వాహనాల వినియోగం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ వాహనాల కొనుగోలుదారులకు ప్రత్యేక రాయతీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. ఈ రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయని, దీని వల్ల ఇంధన పొదుపుతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. యువత ముందుండి ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన కోరారు. మేక్ ఇన్ ఇండియా లో భాగంగా మన దేశంలోనే తయారు చేసిన , అల్ట్రావిలెట్టే విద్యుత్ వాహనాన్ని కొనుగోలు చేయడంజరిగింది, అలాగే దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేసి, ప్రోత్సహిస్తూ, దేశ అభివృద్ధికి సహకారం అందించాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు అభినందిస్తూ, సమాజానికి ఉపయోగపడే మంచి సందేశాన్ని తొట్ల గంగాధర్ ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని కొనియాడారు. “ఇంధనం ఆదా చేయండి -- దేశాన్ని కాపాడండి” అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు మరియు ఆధునిక సాంకేతికత వినియోగంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# విద్యే బలమైన ఆయుధం..!!

**లక్ష్యాలను సాధించే సత్తా కురుబ పిల్లల్లో ఉంది.. ....విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి.**

**ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో... 12 మంది ఇంటర్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ 50 వేల సాయం**

**....కురుబ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత.**








అనంతపురం మే 17 సీమ వార్త.


విద్యే సమాజ అభివృద్ధికి బలమైన ఆయుధమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని మంత్రి సవిత తెలిపారు. అనంతపురంలోని లలిత కళాపరిషత్‌లో కురుబ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కురుబ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంత్రి సవిత చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయ సంఘాలు, విద్యా సంఘాలు ఐక్యతతో ముందుకు రావడం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. “ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్, డాక్టర్ వంటి ఉన్నత లక్ష్యాలను సాధించే సత్తా మన పిల్లల్లో ఉంది” అని మంత్రి సవిత అన్నారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మరింత కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతూ, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు సూచిస్తూ, పిల్లలపై ఒత్తిడి చేయకుండా వారి ఆసక్తులు, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగాన్ని పరిమితం చేసి, - మిగతా5లో

# రేనాటి వీరుడు ఓబన్న..!!

**......ఓడిసి మండల కేంద్రంలో ఘనంగా రేనాటి వీరుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ**

**.....ముఖ్య అతిథులుగా హాజరైన మాజీమంత్రి పల్లె, హైకోర్టు న్యాయవాది వేముల బేబీరాణి**




ఓ. డి చెరువు మే17 (సీమవార్త బ్యూరో) :-

తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు,రేనాటి వీరుడు, బహుజన పోరాట యోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఓడిసి మండల కేంద్రంలోని హైవే కూడలిలో ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. ఓడిసి మండల వడ్డెర సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభకు భారీగా వడ్డెర కులస్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది వేముల బేబీరాణి, తదితర ప్రముఖులు - మిగతా3లో

# కువైట్‌లోనూ తెలుగుదేశంలోకి వలసలు..!!

**....కువైట్‌లో ఘనంగా ముగిసిన మహానాడు ముఖ్య అతిథిలుగా విచ్చేసిన తెదేపా నాయకులు....**

**....50 మంది వైసీపీ నుండి తెదేపా లో చేరిక....**

టి సుండుపల్లి మే 17 సీమ వార్త.





కువైట్‌లో ఎన్నారై ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆశయాలను స్మరించుకుంటూ, పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వానికి మద్దతు తెలుపుతూ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలమనేరు ఎమ్మెల్యే,మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి,షాప్ చెర్మన్ అనిమిని రవి నాయుడు,రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు, సుండుపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్ నాయుడు,నక్షత్ర బిల్డర్స్ భరత్ రెడ్డి,ప్రీతం రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు వెంకట్ కోడూరి,ప్రభాకర్ రెడ్డి, రహంతుల్లా,కిషోర్ నాయుడు,సుగవాసి యువసేన అధ్యక్షులు కంచన రెడ్డిశేఖర్, కమిటీ సభ్యులు,ఎన్టీఆర్ సేవ సమితి అధ్యక్షులు బాల రెడ్డయ్య సభ్యులు, మైనార్టీ విభాగం సభ్యులు, మహిళా,బీసీ,ఎస్సీ విభాగం,తెలుగు యువత కూటమి నాయకులు పాల్గొన్నారు.కువైట్ నాయకులు ఉదయ్, దివాకర్, మోహన్, ముస్తాక్ ఖాన్, రెడ్డయ్య చౌదరి, నారాయణమ్మ,పాల్గొని మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్నప్పటికీ పార్టీ పట్ల తమ నిబద్ధత కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ బలోపేతం, గల్ఫ్ ప్రాంత ప్రజల సమస్యలు, తిరుపతి నుంచి గల్ఫ్‌కు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించాలని తీర్మానాలు చేశారు. అలాగే 50 మంది వైసీపీ నుంచి టీడీపీలో చేరారు.

GANAREL

సోమవారం 18 మే 2026

సీమ వార్త తెలుగు దినపత్రిక

# విద్యుత్ బస్సుల ను ఆర్టీసీనే కొనుగోలు చేయాలి

.... ఈ యు రీజనల్ అధ్యక్షులు జీ వై పి రావు

కదిరి మే 17 సీమ వార్త.

ఆర్టీసీ సంస్థకు నూతనంగా కొనుగోలు చేసేవిద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి వై పి రావు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏపీ ఎస్ పి టి డి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా కదిరి డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శని, ఆదివారాలు విధులకు హాజరయ్యే సిబ్బంది ఎర్ర రిబ్బన్లు ధరించి విధులకు హాజరు కావడం, టి విరామంలో గేట్ మీటింగ్ లు ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఆదివారం కదిరి డిపో ఆవరణంలో గేట్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జివైపు రావ్ మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పాత బస్సులు రద్దు చేయాలని, ఆర్టీసీ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సి వి పి ఆర్ ఎస్ రెడ్డి, రీజన్ నాయకులు పి శంకరప్ప, కదిరిడిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే దివాకర్, కొండారెడ్డి , ప్రచార కార్యదర్శి కే హరికుమార్, కోశాధికారి సుధీందర్, గ్యారేజీ నాయకులు అక్బర్ బాషా, రవి నాయక్, డిపో నాయకులు కెవి రమణ, పురుషోత్తం, రవి, షామీర్ భాష జలాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు. తొలిత విధులకు హాజరయ్య ప్రతి సిబ్బంది ఎర్ర రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఏర్పాటు చేసిన సమావేశాల్లో వక్తలు మాట్లాడారు. స్త్రీ శక్తి పథకంతో ప్రయాణికులు పెరిగారని, బస్సులు తగ్గడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని సమస్యలు పరిష్కరించాలని వారి సందర్భంగా కోరారు.ద



# జర్నలిస్టులకు పిల్లలకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ

.....మే నెల25 వ తారీఖు లోపు జర్నలిస్టు పిల్లలు దరఖాస్తు చేసుకోవాలి అనంతపురం ప్రెస్ క్లబ్ లో కార్యక్రమం

...అనంతపురం జిల్లా లోని చదువుతున్న జర్నలిస్టుల పిల్లలందరూ పంపిణీ చేస్తాం

..... రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి

అనంతపురం మే 17 సీమ వార్త.

అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేయాలనిఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్ణయించడమైనదని అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఒకటవ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న జర్నలిస్టు పిల్లలందరికీ ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేయాలని అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు వర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు వారి పిల్లలకుఉచితంగా జర్నలిస్టు పిల్లలకు నోట్ పుస్తకాలను పంపిణీ చేయాలని నిర్ణయించడమైనదని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు వర్కింగ్ జర్నలిస్టులకు నేరుగా సంక్షేమ అందించాలని వారి కుటుంబాలకు ఏదో విధంగా మేలు చేయాలన్న లక్ష్యంతోజర్నలిస్టుల పిల్లలను చదివించడం ఆర్థికపరమైన ఇబ్బందులు ఉండడం వల్ల ప్రైవేట్ స్కూళ్లలో చదివించడం చాలా ఇబ్బందిగా ఉంటుందని అటువంటి వారికి కొంతైనా సహాయం చేయాలన్నదే లక్ష్యంతో ఉచితంగా నోట్ పుస్తకాలు బుక్కులను పంపిణీ చేయడం జరుగుతున్నదని అందరూ ఉపయోగించుకోవాలని మచ్చ రామలింగారెడ్డి కోరారు అనంతపురం జిల్లాలోని గుంతకల్ గుత్తి రాయదుర్గం కళ్యాణ్ దుర్గం ఉరవకొండ తాడిపత్రి రాప్తాడు సింగనమల అన్ని మండలాల్లో ఉన్నటువంటి జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అందరూ చదువుతున్న వారి పిల్లల పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చునని మచ్చ రామలింగారెడ్డి అన్నారు పిల్లల పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని జర్నలిస్టు మిత్రులందరికీ గమనించాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు.జర్నలిస్టు పిల్లలకు ఉచితంగా నోటు పుస్తకాలు కావాలని ఆసక్తి ఉన్నవారు వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆసక్తి ఉన్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు వివరాలు అందజేయాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు అనంత జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సీనియర్ జర్నలిస్టులు డెస్క్ జర్నలిస్టులు చిన్న పత్రికలు, ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్లు, యూట్యూబ్ జర్నలిస్టులు , అన్ని వర్గాల వర్కింగ్ జర్నలిస్టులు వారి పిల్లలపేర్లను నమోదు చేసుకుని వచ్చునని అన్నారు ఆసక్తి కలవారు మే నెల25తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వారి ఆధార్ కార్డు అక్రిడేషన్ కార్డు జిరాక్స్ మీడియా కార్డు జిరాక్స్ కాపీలతో కుటుంబ సభ్యుల వివరాలతోఅనంతపురం నగరంలోని అంకుశం పత్రిక కార్యాలయం నందు అందజేసి వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు



రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుంది జర్నలిస్టు మిత్రులందరికీ సహకరించగలరని రిజిస్ట్రేషన్ కై మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఎడిటర్ అంకుశం పత్రిక 9849152149, 7386958666 షేక్షావలి ఆర్గనైజింగ్ సెక్రటరీ సెల్ ఫోన్ నెంబర్ 8919344584 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## తెలుగు తమ్ముని పార్థివ దేహానికి... సామకూటి నివాళులు.

....గుండెపోటుతో టిడిపి కార్యకర్త వెంకటనారాయణ మృతిలి



నల్లమోడ మే 17 సీమ వార్త.

నల్లమాడ మండల చారుపల్లి గ్రామం రెడ్డివారి పల్లి చెందిన చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త తొండూరు వెంకట నారాయణ (50) శనివారం సాయంకాలం నాలుగు గంటలకు గుండెపోటుతో మృతి చెందారు, ఆయనకు భార్య లక్ష్మీనారాయణమ్మ, ఇద్దరు కుమారులు కలరు, ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ గారు వారి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ టిడిపి కార్యకర్త వెంకట నారాయణ గారు తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేశారని వారు లేని లోటు పార్టీకి తీవ్ర నష్టమని వారి ఆత్మ శాంతి కలిగించాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటున్నానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, బి మహేశ్వర్ రెడ్డి, పి గంగాధర్, ఎం రాజశేఖర్, ఉపేంద్ర, నబి రసూల్, అశోక్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం రవికుమార్, రూపేష్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శుభ కార్యక్రమానికి హాజరైన బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్

మడకశిర మే 17 సీమ వార్త



నియోజకవర్గం సీనియర్ టిడిపి నాయకుడు హులియప్ప మనవరాలు కార్యక్రమానికి బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వీఎం పాండురంగప్ప హాజరయ్యారు. నియోజకవర్గ పరిధిలోని కర్ణాటక రాష్ట్రం మిడిగేసిలో జరిగిన ఈ కార్యక్రమానికి బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ విఎం పాండురంగప్ప తో పాటు, బీసీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, తెలుగు యువత నాయకుడు హేమంత్ కుమార్ తదితరులు హాజరై ఆశీర్వదించారు.

## డీజిల్, పెట్రోల్ ధరల పెంపుపై మడకశిరలో నిరసన కార్యక్రమం

మడకశిర మే 17 సీమ వార్త



డీజిల్, పెట్రోల్ ధరల పెంపుదలకు నిరసనగా సోమవారం 18 మే 2026న మడకశిరలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మడకశిర వైయస్సార్ సిపి పార్టీ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప ఆధ్వర్యంలో జరగనుంది. ఉదయం 10 గంటలకు వైఎస్ఆర్ సర్కిల్ నుంచి ఆర్డీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ స్థాయి నాయకులు, ప్రజలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నీటి సరఫరా కార్మికుల సమ్మె 13వ రోజుకు:జీతాలు రాక ఆకలి కేకలు,




నల్లమాడ:మే17 (సీమవార్త):

మండల కేంద్రమైన నల్లమాడలోని సత్యసాయి తాగునీటి పంపు హౌస్ వద్ద తాగునీటి కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం13వ రోజుకు చేరుకుంది.ముందుగా కార్మికులు పంపు హౌస్ ఎదుట మెడకు ఉరితాళ్ళు బిగించుకొని వినూత్న నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. గత ఐదు నెలలుగా జీతాలు అందక కార్మిక కుటుంబాలైన మేము ఆకలితో అలుమటిస్తున్న అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని,దీంతో ముఖ్యమంత్రి ఆదేశాలు ఉన్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కార్మికులు మండిపడుతున్నారు.ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులు నేసే వెంకటేష్,యన్. రామాంజనేయులు, టి.కేశవ,బి.నరేష్, రామ్మోహన్,ఎస్ఎం.భాష, షామీర్,ఓబిరెడ్డి,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ అవ్వకు అంత్యక్రియలు.

.....మంజుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

.... పాడే మోసిన ఆశ్రమ నిర్వాకుడు శ్రావణ్.

గోరంట్ల మే 17 సీమ వార్త.





గోరంట్ల మండలం చింత మాని పల్లి వద్ద వున్న మంజుల ఉమె న్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమంలో ఆశ్రయం కోరి వచ్చిన సత్యవతి అవ్వ శనివారం సాయంత్రం ముసలితనం కారణంగా ట్రస్ట్ సేవలు పొందుతూ మరణించినారు. రాత్రి అంతా హరినామ సంకీర్తనలు, భజనలు చేసి ఆదివారం అవ్వకు ట్రస్ట్ ఆధ్వర్యంలో అధ్యక్షులు మంజులమ్మ, డాక్టర్ శ్రావణ్, అంత్యక్రియలు ఘనంగా నిర్వహించిన్నారు. ఉదయమే గోరంట్ల పట్టణంలో వున్న వైకుంఠ రథాన్ని పిలిపించి ఆశ్రమంలో వున్న అవ్వా తాతలు అందరూ కలసి ఊరెగింపుగా వెళ్లి అంత్యక్రియలు నిర్వహించినారు. మంజులమ్మ మాట్లాడుతూ ఆశ్రమం లో ఆశ్రయము కోరి వచ్చే అవ్వాతాతలకు అందరికీ ఇంటికి పెద్ద కొడుకు వాలే అంత్యక్రియలు నా బిడ్డ డాక్టర్ శ్రావణ్ చేస్తాడని, అనాధలుగా ఎవరు కూడా మరణించకూడదని తెలిపి అందరికీ ఆదర్శంగా మంజుల ఆశ్రమం సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ అధ్యక్షులు మంజులమ్మ, ట్రస్ట్ సభ్యులు డాక్టర్ శ్రావణ్ కుమార్,అనిత, ట్రస్ట్ ప్రచార కార్యదర్శి సంపంగి గోవర్ధన్, అవ్వాతాతలు, అందరూ పాల్గొని అంత్యక్రియలు నిర్వహించిన్నారు.

## ప్రగతిశీల మహాసభను జయప్రదం చేద్దాం.

... పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షురాలు జయలక్ష్మి. మండల అధ్యక్షురాలు సుకన్య.

గోరంట్ల మే 17 సీమ వార్త.



గోరంట్ల మండలంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమో క్రిషన్ అనుబంధ ప్రగతిశీల మహిళ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రత్యేక కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల నాయకులు మాట్లాడుతూ ఈనెల 23 24 జరగబోవు ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహాసభలో జయప్రదం చేయాలంటూ గోరంట్ల ప్రగతిశీల మహిళలు కడపత్రాలు రిలీజ్ చేయడం జరిగినది ఇందులో పాల్గొన్న సభ్యులు జిల్లా అధ్యక్షురాలు జయలక్ష్మి మండల అధ్యక్షురాలు సుకన్య ఉపాధ్యక్షురాలు డి ఈ మంజుల కుతబాయినపల్లి గ్రామ కమిటీ మెంబర్స్ అలివేలమ్మ భారతమ్మ చంద్రమ్మ లక్ష్మీదేవి ఓబులమ్మ నరసమ్మ రత్నమ్మ శివమ్మ లక్ష్మీనరసమ్మ మనీ అదిలక్ష్మి జి జయలక్ష్మి సరస్వతమ్మ తదితరుల మహిళలు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పైప్ లైన్ పగిలి వృధాగా త్రాగునీరు

- పట్టించుకోని అధికారులు
- మరమ్మతు చేయాలని మండల మాల మహానాడు అధ్యక్షుడు





అమరాపురం మే 17 సీమవార్త

మండల పరిధిలోని వలస పంచాయితీ విరుపసముద్రం గ్రామంలోని ఎస్సీ మాల కాలోని లో ప్రభుత్వ త్రాగునీటి పైప్ లైన్ పగిలి నీరు వృధాగా రోడ్డుపై వెళ్తున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిలో నీరు దొరకక ప్రజలు అనేక గ్రామాల్లో నానాయాతన పడుతుంటే ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోకుండా పగలిగిన పైప్ లైన్ ను మరమ్మతు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణం.వృధా అయిన నీరు రోడ్డుపై వెళ్తుండడం కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మురికి మయంగా ప్రధాన రోడ్డు మారడంతో పాటు రోడ్డుపై వెళ్లే చిన్నారులు మహిళలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు మండల మాల మహానాడు అధ్యక్షుడు విరపసముద్రం నరసింహమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రోడ్డుపై బురద నీరు ప్రవహించి గుంతల మయంగా మారడంతో రాత్రి వేళలో ప్రమాదంలో జరిగే అవకాశాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను స్థానిక పంచాయతీ కార్యదర్శి వీర కరియప్పకు విన్నవించిన ఏలాంటి స్పందన లేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తగునీటి పైప్ లైన్ మరమ్మతు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అగళి టిడిపి కన్వీనర్ తిప్పేస్వామి ఇంట్లో రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు

మడకశిర మే 17 సీమ వార్త



నియోజకవర్గ పరిధిలోని ఆ గల్లి మండల టిడిపి కన్వీనర్ తిప్పేస్వామి ఇంట్లో రూప్ టాప్ సోలార్ ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచ్ యాదవ్, తెలిపారు. సోలార్ వలన ఉపయోగం తెలియచేయడం జరిగినది. అలాగే మండల ప్రజలకు సౌర విద్యుత్ ప్లాంట్ ని ఇన్స్టలేషన్ చేసుకోవాలని సూచించడం జరిగినది. సోలార్ ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ఏ విధంగా లాభదాయకం జరుగుతుందో తదితర విషయాలను కన్వీనర్ స్వామి వివరంగా తెలియజేశారు.

## మూడు రాష్ట్రాల్లో గెలిచి...
## పెట్రోల్ పై మూడు పెంచుతారా.

.... పెంచిన ధరలు తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహులు డిమాండ్.

గోరంట్ల మే 17 సీమ వార్త.



ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో నంగనాసి మాటలు చెప్పి గెలిచిన తర్వాత డీజిల్ పెట్రోల్ పై మూడు రూపాయలు పెంచి దేశ ప్రజలను భారత జాతిని నరేంద్ర మోడీ నాయకులుమోసం చేశారని పెనుగొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాలసముద్రం నరసింహులు ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ ఇక మన రాష్ట్రానికి సంబంధించి దేశంలో ఎక్కడా లేనివిధంగా డీజిల్ రేట్లు అధికంగా ఉన్నాయి కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి డీజిల్ పెట్రోల్ పై వ్యాట్ రేటును వెంటనే తగ్గించాలి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై ఒంటి కాళ్లపై లేచి స్పందించే జగన్ కేంద్ర నిర్ణయాలను ప్రశ్నించలేక పోతున్నారు జగన్ కు రాష్ట్ర ప్రజలపై ప్రేమ ఉంటే వెంటనే మోడీ నిర్ణయాలను బహిరంగంగా వ్యతిరేకించాలి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నది భవిష్యత్తులో మరో 10 రూపాయలు డీజిల్ పెట్రోల్ రేట్లు పెంచే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నా నేపథ్యంలో మోడీ గారు వెంటనే స్పందించి పెంచిన డీజల్ మరియు పెట్రోల్ రేట్లు తగ్గించాలని పెనుగొండ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

## మైదుకూరు పేదల గుడిసెల్లో...
## అనూష బర్త్ డే సేవా కార్యక్రమాలు.

..... విస్తరిస్తున్న శ్రీరామ్ పౌండేషన్ సేవలు.

అనంతపురం మే 17 సీమ వార్త.




రాయదుర్గం శ్రీరామ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు అనూష "పుట్టినరోజు సందర్భంగా మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలో గుడిసెల్లో ఉండే పేదలకు సాధువులకు, నిరాశ్రయుల, 50 మందికి ఆదివారం నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం అల్పాహారం పూరీలు వాటర్ బాటిల్స్ పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేస్తం సేవా సంస్థ బృందం:కె. కొండారెడ్డి,వి. ఉపేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ నేత అజంతుల్లా కుమార్తె
## వివాహ వేడుకల్లో... వెంకటేశ్వరరావు.


... నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి భర్త.



గోరంట్ల మే 17 సీమ వార్త.

గోరంట్ల మండలం మైనార్టీ నాయకులు మాజీ మైనార్టీ జిల్లా కార్యదర్శి, పట్టణ సిక్స్ మాన్ కమిటీ మెంబర్ అజంతుల్లా కుమార్తె వివాహ వేడుకలకు మంత్రి సవితమ్మ భర్త రాష్ట్ర టిడిపి నేత వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్, హస్త కళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, నాగే నాయక్,సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర, రవి మోహన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్ర నాయక్, గిరిధర్ గౌడ్,మేకల జయరాం, ఆగి శం నాగరాజు, నబి రసూల్, ఉమర్, ఉమా శంకర్, ఉత్తమ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, శ్రీశైలం శ్రీనివాసులు, సుభాహన్, రోహిత్, మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, కురుబ మల్లికార్జున, పాలసముద్రం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అజంతుల్లా కుమార్తె వివాహ వేడుకల్లో...
## .నూతన దంపతులను ఆశీర్వదించిన నిమ్మల.





గోరంట్ల మే 17 సీమ వార్త.

గోరంట్ల మండలం మైనార్టీ నాయకులు మాజీ మైనార్టీ జిల్లా కార్యదర్శి, పట్టణ సిక్స్ మాన్ కమిటీ మెంబర్ అజంతుల్లా కుమార్తె వివాహ వేడుకలకు మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప ముఖ్యఅతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, పట్టణ అధ్యక్షులు కక్కల రఘునాథరెడ్డి, ఆగిశం నాగరాజు, జిలాన్, పసుపులేటి శ్రీనివాసులు, కర్ణ సోము, చీటీల శంకరప్ప, సైకిల్ షాప్ అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

# దళితులను మోసం చేస్తున్న కాంగ్రెస్: మాజీ
# పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు హనుమంతప్ప ఆరోపణ

బళ్లారి, మే 17 సీమవార్త:

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల తగ్గింపు వెనుక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్ర దాగి ఉంది. కర్ణాటకలో అనేక కులాలను ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల జనాభా పెరిగినప్పటికీ, జనాభా నిష్పత్తికి అనుగుణంగా కల్పించాల్సిన రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించలేదు. గత 30 ఏళ్లుగా ఈ పోరాటం కొనసాగుతూనే ఉంది. 2015లో 'నాయక విద్యార్థుల సంక్షేమ సమాఖ్య' హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినప్పటికీ, ఇప్పటికీ దళితులకు న్యాయం జరగలేదు. "దళితులం దళితులం అని చెప్పుకుంటూ, మా ఓట్లను దండుకుని కాంగ్రెస్ ప్రభుత్వం మమ్మల్ని మోసం చేస్తోంది," అని మాజీ పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు హనుమంతప్ప ఆరోపించారు. బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆ సమయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అప్పటి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎటువంటి చర్యలూ తీసుకోలేదని ఆరోపించారు. ఆ తర్వాత, 2019లో వాల్మీకి సమాజం చేసిన పోరాటాల నేపథ్యంలో, హెచ్.డి. కుమారస్వామి ప్రభుత్వం 'జస్టిస్ నాగమోహన్ దాస్ కమిషన్'ను ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. 2020లో ఆ కమిషన్ తన నివేదికను సమర్పించిన అనంతరం, 2022లో బీజేపీ ప్రభుత్వ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై... ఎస్సీ రిజర్వేషన్లను 15 శాతం నుండి 17 శాతానికి, ఎస్టీ రిజర్వేషన్లను 3 శాతం నుండి 7 శాతానికి పెంచుతూ కీలక నిర్ణయం



తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై చర్చించడానికి అఖిలపక్ష సమావేశం నిర్వహించామని, దీనికి చట్టపరమైన రక్షణ కల్పించేందుకు శాసనసభలో బిల్లును ఆమోదించడంతో పాటు గవర్నర్ ఆమోదాన్ని కూడా పొందామని ఆయన వివరించారు.

అయితే ఆ తర్వాత, రిజర్వేషన్లు పెరగలేదంటూ ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆయన కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. 2022 నుండి 2025 మధ్య కాలంలో, పెంచిన రిజర్వేషన్ల కారణంగా ఇంజనీరింగ్ మరియు వైద్య విద్య ప్రవేశాల్లో వేలాది మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు లబ్ధి పొందారని ఆయన స్పష్టం చేశారు. 2025లో ఈ వ్యవహారం హైకోర్టుకు చేరినప్పుడు, ప్రభుత్వం ఈ కేసును సక్రమంగా నిర్వహించలేదని ఆయన విమర్శించారు. అదనంగా కల్పించిన 6 శాతం రిజర్వేషన్‌ను పక్కన పెట్టి, రిజర్వేషన్ల పరిమితిని 50 శాతానికే పరిమితం చేయాలని స్వయంగా ప్రభుత్వమే న్యాయస్థానాన్ని కోరిందని ఆయన ఆరోపించారు. ఈ కారణంగానే హైకోర్టు తాత్కాలిక స్టే ఉత్తర్వులను జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు.

అదే సమయంలో, 17 శాతం ఎస్సీ (రాజ) రిజర్వేషన్‌ను 6:6:5 నిష్పత్తిలో వర్గీకరించే బిల్లు బెళగావి సమావేశాల్లో ఆమోదం పొందిందని ఆయన తెలిపారు. మంత్రివర్గ సమావేశాల్లో అంతర్గత రిజర్వేషన్‌కు సంబంధించి వివిధ సూత్రాలను ప్రకటించడం వల్ల, షెడ్యూల్డ్ కులాల (రాజ) వర్గాల్లో గందరగోళం మరియు అసంతృప్తి పెరిగాయని ఆయన పేర్కొన్నారు.

9వ షెడ్యూల్ గురించి ప్రస్తావిస్తూ, సుప్రీంకోర్టు వెలువరించిన 'ఐ.ఆర్. కోయెల్హో' కేసు తీర్పు తర్వాత, 9వ షెడ్యూల్‌కు కూడా న్యాయ సమీక్ష వర్తిస్తుందని ఆయన తెలిపారు. కాబట్టి, 56 శాతం రిజర్వేషన్‌ను కాపాడుకోవడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని, అందులో భాగంగా ముందుగా హైకోర్టు విధించిన స్టే ఉత్తర్వులను తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

"ముందుగా, 56 శాతం రిజర్వేషన్‌ను పరిరక్షించి, ఎస్సీ-ఎస్టీ వర్గాలకు న్యాయం చేకూర్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు." ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వై.ఎం. సతీష్, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి, ధరప్ప నాయక్, అడవి స్వామి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమణల తొలగింపు ఆపరేషన్ నాయకత్వాన్ని మార్చవద్దు:

– సామాజిక కార్యకర్త సిద్దేశ ఉలూర్ డిమాండ్

**బళ్లారి, మే 17 సీమవార్త:** నగరంలో ప్రభుత్వ భూములు, స్థలాలు మరియు ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన విలువైన ఆస్తులలోని అక్రమణల తొలగింపు ఆపరేషన్ సమర్థవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ టాస్క్ ఫోర్స్ కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న ఏ డి సి మహమ్మద్ జుబేర్ ను ఏ కారణం చేతనైనా బదిలీ చేయకూడదని సామాజిక కార్యకర్త సిద్దేశ ఉలూర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో, బళ్లారి నగరంలోని ప్రభుత్వ భూములు చాలా ఏళ్లుగా పలుకుబడి కలిగిన వ్యక్తులు, రాజకీయ అండ ఉన్నవారు బినామీ పేర్లతో అక్రమంగా ఖాతాలు తెరిచిన వారి ఆధీనంలో ఉన్నాయన్న విషయం జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. దీని ఫలితంగా, అనేక ప్రభుత్వ అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూమి అందుబాటులో లేకపోవడంతో, అది ప్రజా ప్రయోజనాలకు ఆటంకంగా మారుతోందని ఆయన పేర్కొన్నారు. నివాస, నివాసేతర పాఠశాలలు, వసతి గృహాలు, కమ్యూనిటీ హాళ్లు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, నిరాశ్రయుల కోసం గృహ సముదాయాలు, సైనిక అవసరాలు మరియు ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం ఉద్దేశించిన ఇతర ప్రజా ప్రయోజన ప్రాజెక్టులకు స్థల కొరత ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు సక్రమంగా వినియోగం కాక, తిరిగి వెనక్కి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగర అభివృద్ధికి ఆటంకంగా ఉన్న ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన జిల్లా కలెక్టర్, 06-06-2026 తేదీన అదనపు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో 'బుడా' (దీఖణూ) కమిషనర్, గ్రామీణ మరియు పట్టణ డి.ఎస్.పి.లు సహా పలు శాఖలకు చెందిన అధికారులు సభ్యులుగా ఉండి, అక్రమ ఆక్రమణలను గుర్తించి తొలగించే ఆపరేషన్‌ను ప్రారంభించారని కమిటీ వర్గాలు తెలిపాయి.



తన పనిని ప్రారంభించినప్పటి నుండి, ఈ కమిటీ ఎటువంటి రాజకీయ లేదా పలుకుబడి కలిగిన వ్యక్తుల ఒత్తిళ్లకు లొంగకుండా, చట్టబద్ధంగా మరియు సమర్థవంతంగా తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. నగర నడిబొడ్డుతో సహా వివిధ వార్డులు, కాలనీలు మరియు ప్రాంతాలలో ప్రభుత్వ భూములను అక్రమంగా వినియోగిస్తున్న కేసులను గుర్తించి, వాటిని తొలగించడంలో ఈ కమిటీ విజయం సాధించిందని ఆయన ప్రశంసించారు. 14-10-2026న ప్రారంభమైన ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకు సుమారు 88.76 ఎకరాల భూమిని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకుంది; దీని విలువ సుమారు ?383 కోట్లు ఉంటుందని అంచనా. ఇంకా వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిలోని అక్రమణలను తొలగించే పని పెండింగ్‌లో ఉందని తమకు సమాచారం అందిందని ఆయన తెలిపారు. అదే సమయంలో, ఈ కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న అదనపు జిల్లా మేజిస్ట్రేట్, బళ్లారి తాలూకాలోని సర్వే నం. 13/1తో సహా మొత్తం 10.26 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జాతీయ రహదారి-167 భూసేకరణకు సంబంధించిన విషయంలో కూడా కీలక చర్యలు తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో భూసేకరణ అధికారి ?113 కోట్ల పరిహారాన్ని నిర్ణయించిన ఒక కేసును సమీక్షించి, కేవలం ?3.70 కోట్లు మాత్రమే చెల్లించాలని ఆదేశించడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు వాటిల్లే భారీ నష్టాన్ని నివారించడం విశేషమని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడానికి మరియు అక్రమ ఆక్రమణలను తొలగించడానికి చేపట్టిన ఈ చర్యలను నగర ప్రజలు అభినందిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో, ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ అధ్యక్షుడిని బదిలీ చేయడం వల్ల ఈ కార్యక్రమంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. కాబట్టి, ఈ కమిటీ తన పనిని పూర్తి చేసి, తుది నివేదికను సమర్పించేంత వరకు అదనపు జిల్లా కలెక్టర్లను బదిలీ చేయవద్దని వారు జిల్లా యంత్రాంగాన్ని మరియు ప్రభుత్వాన్ని కోరారు.

## గంజాయి ముఠా నాయకుడు దౌలా
## జైలువాసం కొనసాగింపు కు సలహా మండలి ఆమోదం

బళ్లారి: మే 17 సీమవార్త:



గంజాయి అక్రమ రవాణా, విక్రయం కేసుల్లో నిందితుడైన బళ్లారికి చెందిన డి. దౌలా అలియాస్ ఎస్. దౌలాను నిర్బంధంలో ఉంచాలని జారీ చేసిన ఉత్తర్వుకు, సలహా మండలి ఆమోదం లభించిందని జిల్లా ఎస్పీ డా. సుమన్ పన్నేకర్ తెలిపారు. నగరంలోని రాణితోట ప్రాంతానికి చెందిన దౌలా అలియాస్ ఎస్ దౌలా అలియాస్ మెహబూబ్ దౌలా (40), బళ్లారి జిల్లాతో సహా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మాదకద్రవ్యాల సేకరణ, రవాణా మరియు విక్రయాల కేసుల్లో కీలక నిందితుడిగా ఉన్నాడు. రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఇతనిపై ఎన్ డి పి ఎస్ చట్టం కింద 21 కేసులు నమోదయ్యాయి. ఇతను నిరంతరం మాదకద్రవ్యాల రవాణా మరియు విక్రయాల్లో పాల్గొంటూ, సమాజ ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాడు. ఈ నేపథ్యంలో, సమాజ ఆరోగ్యాన్ని పరిరక్షించే ఉద్దేశంతో, దౌలాను అరెస్టు చేయాలని కోరుతూ బళ్లారి ఐ జి పికి ఒక ప్రతిపాదన సమర్పించబడింది. దౌలాను ఒక సంవత్సరం పాటు నిర్బంధంలో ఉంచాలని ఐ జి పి హర్ష ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసు విచారణ హైకోర్టు న్యాయమూర్తులతో కూడిన ఒక సలహా మండలి ఎదుట జరిగింది. ప్రభుత్వం తరఫున ఎస్పీ సుమన్ పెన్నేకర్ మరియు సీనియర్ న్యాయ సలహాదారు టీఎస్ పాటిల్ వాదనలు వినిపించారు. దౌలాను 12.02.2027 వరకు నిర్బంధంలో ఉంచడానికి సలహా మండలి ఆమోదం తెలిపింది. ప్రస్తుతం, దౌలా బళ్లారి కేంద్ర కారాగారంలో ఉన్నాడు. పలుమార్లు వివిధ కేసుల్లో అరెస్ట్ అయినా బెయిల్ మీద బయటకు వచ్చి తిరిగి తన కార్యకలాపాలు కొనసాగిస్తుండడంతో పోలీసులకు దౌలా తలనొప్పిగా మారాడు. జిల్లా పోలీసు యంత్రాంగం ఈసారి కట్టుదిట్టమైన చట్టాన్ని ఉపయోగించి జైల్లోనే 2027 ఫిబ్రవరి 12 వరకు ఉండేలా చర్యలు తీసుకుంది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు
## సిద్ధమవుతున్న తెలుగు తమ్ముళ్లు



మడకశిర మీ 17 సీమ వార్త

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అప్పుడే తెలుగు తమ్ముళ్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలను చేపట్టి అభివృద్ధి పథంలో దూసుకెళ్లిపోతున్నారు. దానిలోని భాగంగానే తెలుగు తమ్ముళ్లు కూడా తమకు అనుకూలంగా ఉంటుందని పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. అయితే పోటీ చేయడానికి ఎక్కువ మంది అభ్యర్థులు ముందుకు ఇప్పటికే వస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపీపీ జడ్పిటిసి లను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుని ఇక్కడి విజయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు బహుమతి ఇవ్వాలని నాయకులు కార్యకర్తలు ముందుకు వెళుతున్నారు. దానిలోని భాగంగానే మండలంలోని వైబిహల్లి పంచాయతీలో ఎంపీటీసీగా పోటీ చేయడానికి జాద్రపల్లి శశి కుమార్ ముందు వరుసలో నిలబడినారు. పార్టీ టికెట్ కేటాయిస్తే తప్పకుండా ఎంపీటీసీగా గెలుస్తానని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే పార్టీ అధిష్టానం ఎవరిని కేటాయిస్తారో వేచి చూడాల్సిన అవసరం ఉంది.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసీ సంస్థను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలి

**మడకశిర మే 17 సీమ వార్త**

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ మడకశిర డిపో యూనిట్ వద్ద ఎర్ర బ్యాడ్జీలతో నిరసనలు, గేట్ మీటింగ్ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కామ్రేడ్ .బి. వి నరసింహులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసేందుకు తీసుకున్న నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి కృషి చేసి ఉద్యోగ నియమకాలను ప్రకటించాలని పేర్కొన్నారు. డిపో అధ్యక్షులు జిఎండి రఫీ మాట్లాడుతూ ఆర్టీసీ చైర్మన్ ఆర్టీసీ సంస్థ ను నడుపులేమని కేంద్ర ప్రభుత్వమిచ్చే 50% శాతం సబ్సిడీ విద్యుత్ బస్సులపై అందజేస్తే ప్రవేట్ వ్యక్తుల ద్వారా విద్యుత్ బస్సులను ఆర్టీసీ నడపగలుగుతుందని లేనిపక్షంలో నడపలేమని తెలిపారు. దీనిని ఏపీ పి టి డి ఎంప్లాయిస్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తూ , వ్యతిరేకరిస్తూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 50% శాతం విద్యుత్ బస్సులపై సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం 30% శాపం అందజేసి ఆర్టీసీ సంస్థ ద్వారా విద్యుత్ బస్సులను కొనుగోలు చేసి నడిపితే లాభాల బాట పడుతుందని, ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా ఆర్టీసీ అభివృద్ధికి కృషిచేసి ఉద్యోగ నియమకాలను చేపట్టి అన్ని విధాల సహకరించాలని ప్రభుత్వాన్ని వినయపూర్వకంగా డిమాండ్ చేస్తూ , ఆర్టీసీ సంస్థ ను ప్రైవేటీకరణ దిశగా వెళుతున్న నిర్ణయాలను విరమించుకోవాలని, విద్యుత్ బస్సులకు ఏడు రూపాయలు ఖర్చు అవుతుంది. అదే ఆర్టీసీ డీజిల్ బస్సు కు 19 ఖర్చు రూపాయలు అవుతుందని. ఆర్టీసీ ఎండి



ప్రచార మాధ్యమాలలో చెప్పడం జరిగింది. ఆర్టీసీ నీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ భాగంగా శ్రీ శక్తి పథకాన్ని ఆర్టీసీ కార్మికులు ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లడానికి తన భుజస్థండాలపైన వేసుకొని ఈ పథకాన్ని మంచి పేరు తెచ్చే విధంగా తమ తమ విధులను నీయబద్ధతతో నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి పెట్టారు. పలు సందర్భాల్లో గౌరవ ముఖ్యమంత్రి పత్రికా మాధ్యమాలలో , ఎలక్ట్రానిక్ మాధ్యమాలలో చెప్పడం కూడా జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ లో భాగంగా శ్రీ శక్తి, దివ్యాంగ శక్తి ప్రవేశ పెట్టడం వలన ఆర్టీసీ ఈ పీకే ప్రతి డిపోలో కూడా గణనీయంగా పెరిగింది. ఇలా ఓఆర్ పెరిగినప్పుడు ఆ ర్టీసీ సంస్థ నష్టం ఎలా వస్తుంది ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ ప్రభుత్వానికి అడుగుతున్నది. నష్టాల పేరుతో భావితరాల ప్రజా రవాణా సంస్థ ను నిర్వీర్యం చేయడాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విరవించుకోవాలని పేర్కొన్నారు. డిపో కార్యదర్శి బి రంగనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీ సంస్థ ను ప్రైవేటీకరణ దిశగా వెళ్లకుండా విద్యుత్ బస్సులను సంస్థ ద్వారానే కొనుగోలు చేసి నడపాలని, బిఎ బకాయిలను వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డిఎ లను ఇవ్వాలని, ఆర్టీసీ సంస్థ లో ఖాళీలు ఉన్న ఉద్యోగ నియమకాలను భర్తీ చేయాలని , పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి ఐర్ ను ప్రకటించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఈశ్వరప్ప , గంగాధర, తిమ్మరాజు, మహిపాల్, వి. కే. మూర్తి, ముత్యాలు, ఎస్ రమేష్ , ఎ. రాము, వి.య స్. నాయక్, గ్యారేజ్ సభ్యులు శంకర్, మహేష్, గంగరాజు, య స్, ఎం. స్ భాష , రవి, శ్రీనివాసులు, గంగాధర పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త వెంకటనారాయణ గుండెపోటు మృతి:

**నివాళులర్పించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ**



**నల్లమాడ:మే17 (సీమవార్త):**

స్థానిక మండల పరిధిలోని సి.రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తొండురు వెంకటనారాయణ (50) శనివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న మండల టిడిపి నాయకులతో కలిసి పుట్టపర్తి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి ఆయన మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.దీంతో ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి,కుటుంబంలో ఒకరిని కోల్పోతే ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలుసుని ఆ ధైర్యపడొద్దండి,తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని,అలాగే వెంకటనారాయణ గుండె పోటుతో మృతి చెందడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని,ఆయన పార్టీ కోసం నిరంతరం కృషి చేశారని సామకోటి ఆదినారాయణ అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హాస్పిటల్ డైరెక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు,మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, బి.మహేశ్వర్ రెడ్డి,ఎస్సీ సెల్ యమ్. రవికుమార్,యమ్. రాజశేఖర్,ఉపేంద్ర,నబి రసూల్,అశోక్ కుమార్, రూపేష్,తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరుణించని వరుణ దేవుడు!

**- ఎండుతున్న తోటలు- దిక్కుతోచని స్థితిలో రైతులు**

**- చుక్క నీటి కోసం మూగజీవాల నరకయాతన**

**అమరాపురం మే 17 సీమవార్త**







ప్రకృతి వికోపం కారణంగా, వరుణుడు కరుణించని కారణంగా భూమిపై జీవించే జీవకోటి ఆకాశం వైపు చూస్తూ కరుణించు స్వామి వరుణ దేవుడా అని కోరుకునే పరిస్థితి నెలకొన్నది.దేశానికి వెన్నెముక వంటి అన్నదాతలైన రైతుల పాలిట శాపంగా మారింది. అనేక గ్రామాల్లో లక్షలాది రూపాయలు వెచ్చించి 1000 అడుగులు బోరులు వేసిన కూడా చుక్క నీరు పడని దయనీయ పరిస్థితిని రైతులు ఎదుర్కొంటున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రజలకు త్రాగునీరు అందడం కూడా కష్టతరంగా మారింది. మడకశిర నియోజకవర్గంలో ఐదు మండలాల్లోకళ్ళు ఎదుట తమ కాయకష్టాలతో చెమటోడ్చి పెంచి పోషించిన వక్క, తమలపాకు తోటలు ఎండిపోతున్న పరిస్థితులను చూసి రైతులు జీర్ణించుకోలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉంటే మూగజీవాల పరిస్థితులు మరి దారుణంగా ఉన్నాయి. తాగునీరు, ఆహారం దొరకక ఎండ తీవ్రతను భరించలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. పశు సంపద,గొర్రెలు ,మేకలకు మేతలేక త్రాగడానికి అడవుల్లో నీరు దొరకని దుస్థితిని కాపరులు చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నియోజకవర్గంలో ప్రభుత్వం వేలాది మూగజీవాల కోసం త్రాగునీరు మరియు పశుగ్రాసాన్ని అందించాలని రైతులు కోరుచున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 5వేల ఎకరాలకు పైగా వక్క తమలపాకు తోటలు, ఉద్యానవన పంటలు దానిమ్మ, మామిడి వంటి పండ్ల తోటలు రైతులు సాగు చేశారు. ప్రస్తుతం బోర్ల పై ఆధారపడి వేలాది ఎకరాల్లో పంటలు సాగుచేసిన రైతులకు భూగర్భజలాలు అడుగంటిపోయి బోర్లలో నీరు రాని కారణంగా పెట్టిన పంటలు ఎండిపోతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆలదపల్లి గ్రామంలో ఉన్నట్లుండి 30 దాకా బోర్లు నీరు రాక నిలిచిపోయి వక్క తోటలను రక్షించుకోవడానికి నీటి టాంకర్ల ద్వారా నీటిని సప్లై చేసుకుంటూ తోటలను రక్షించుకుంటున్నట్లు రైతు ముద్దరాజు,జగన్నాథ్ లు తెలిపారు వి అగ్రహారం గ్రామంలో గత 20 ఏండ్లుగా వి-1 మల్బరీ సాగుకు ఆ ప్రాంత రైతులు మెగ్గు చెబుతున్నారు .గతంలో వి 1 గ్రామంగా కూడా పట్టు పరిశ్రమ ద్వారా రైతులకు షెడ్లు నిర్మాణం చేసి ప్రభుత్వం అయితే వర్షాలు లేక రైతుల బోర్లలో నీళ్లు రాని పరిస్థితి కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మల్బరీ పంట సాగుతో పాటు వి వన్ మల్బరీ మొక్కలను ఇతర ప్రాంతాల రైతులకు అందిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందే రైతులకు భూగర్భ జలాలు అడుగంటిపోయి ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. ప్రతినిత్యం మండల వ్యాప్తంగా రైతులు తమ పంటలను రక్షించుకోవాలని ఉద్దేశంతో లక్షలాది రూపాయలు వెచ్చించి బోర్లు వేయించిన కూడా నీరు పడని పరిస్థితి నెలకొన్నది. ఎక్కడ చూసినా రైతుల పొలాల్లో నీరు లేని బోరుబావులు దర్శనమిస్తున్నాయి. ప్రతినిత్యం అనేక గ్రామంలో వందలాదిగా బోర్లు గత ఆరు నెలలుగా వేస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వం నుండి అమరాపురం ప్రాంతంలోని చెరువులకు కృష్ణ జలాలను తీసుకొని వస్తామని పాలకులు చెప్తున్నారు గాని ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ ప్రాంత రైతులు కృష్ణ జలాలను చెరువుల్లో చూడాలని చిరకాల కోరికను తీర్చాలని కోరుచున్నారు. దీని ద్వారా రైతుల కష్టాలు తీరుతాయని ఆశతో ఉన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల కృషి కారణంగా ట్రయల్ రన్ లో భాగంగా ఆలదపల్లి వరకు కృష్ణ జలాలు వచ్చాయి. కాలువల పనుల పూర్తి కాకపోవడంతో మరలా కృష్ణ జలాలను వదలకపోవడంతో రైతుల్లో ఉన్న నమ్మకం సన్నగిల్లింది. పాలకులు ప్రత్యేక దృష్టి సారించి అమరాపురం చెరువుకు కృష్ణ జలాలను తీసుకొని రావాలని రైతుల కోరుచున్నారు.

**ట్యాంకర్ల ద్వారా నీటిని సప్లై చేసుకుంటున్నా రైతులను ఆదుకోండి**

**: మండల యువరైతు నాగోనపల్లి మంజునాథ్**

: మండలంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఉద్యానవన పంటలను మరియు తోటలను రక్షించుకోవడానికి అనేక మంది రైతులు నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని వదిలి రక్షించుకుంటున్నట్లు మండల యువ రైతు నాగోనపల్లి మంజునాథ్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ప్రకృతి విపత్తు క్రింద గుర్తించి ఉద్యానవన శాఖ ద్వారా ట్యాంకర్లలో నీటి సప్లై చేసుకుంటున్న రైతులకు ట్యాంకర్ డబ్బులను అందించాలని ఆయన కోరారు.

# సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించడం ద్వారా మనశ్శాంతి పొందవచ్చు--- మేయర్ పి గాదెప్ప

**- బళ్లారిలో ఆకట్టుకున్న ఆలాప్ సంగీత కళా ట్రస్ట్ సంగీత, నృత్య, నాటక ప్రదర్శనలు**








**బళ్ళారి, మే17సీమవార్త :**

బళ్లారిలోని రాఘవ కళామందిరంలో, 'ఆలాప్ సంగీత కళా ట్రస్ట్' , 'కన్నడ మరియు సంస్కృతి శాఖ' (బెంగళూరు) వారి ప్రత్యేక విభాగం ప్రాజెక్టులో భాగంగా, "సాంస్కృతిక కళా వైభవం" అనే కార్యక్రమాన్ని బళ్లారి నగరపాలక సంస్థ గౌరవ మేయర్ పి. గాదెప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన నేటి ఆధునిక యుగంలో బళ్లారిలో కళలు, సాహిత్యం, సంస్కృతి పట్ల ఆదరణ కొంత మందగించిందని, అయినప్పటికీ టీవీలు, మొబైల్ ఫోన్ల ప్రభావం పోరు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఇంతమంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు 'ఆలాప్ సంగీత కళా ట్రస్ట్' , 'కన్నడ మరియు సంస్కృతి శాఖ' వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత శివలింగప్ప హండిహాళ్; రచయిత, బళ్లారి ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి సూపరింటెండెంట్ బి. కుబేరప్ప; రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె. హనుమంతప్ప; బళ్లారి జిల్లా కన్నడ సాహిత్య పరిషత్ మాజీ అధ్యక్షులు సిద్ధరామకలమఠ్; కన్నడ- సంస్కృతి శాఖ అధికారిణి శ్రీమతి నేత్రావతి; బళ్లారి జిల్లా కళాకారుల సంఘం కార్యదర్శి ముద్దటనూరు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు. 'ఆలాప్ సంగీత కళా ట్రస్ట్' అధ్యక్షులు శ్రీ రమణప్ప భజంత్రి వేదికపై ఉన్న ప్రముఖులకు స్వాగతం పలికారు. తన పరిచయ ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ, తమ సంస్థ గత పదేళ్లుగా బళ్లారి నగరంలోనే కాకుండా అనేక ఇతర ప్రాంతాల్లోనూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. వేదిక కార్యక్రమం అనంతరం, సుగమ సంగీతం (జదేశ ఎమ్మిగనూరు కళా బృందం), జాన

# విజయ్ భాస్కర్ మృతి మిస్టరిని చెదించుటకు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి

**ప్రజాసంఘాల డిమాండ్**





**మడకశిర మే 17 సీమ వార్త** పట్టణంలోని డి ఎచ్ పి ఎస్ కార్యాలయంలో ఎం ఆర్ హనుమంతు అధ్యక్షతన ఏర్పాటు ఆదివారం చేసిన రౌండ్ టేబుల్ సమావేశనికి ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ శాసనసభ సభ్యులు డాక్టర్ ఎం తీప్పేస్వామీ, ఎస్సి ఎస్టీ జేఏసీ ఛైర్మెన్ సాకే హరి, ఎస్సి జనసంఘం వ్యవస్థాపాక అధ్యక్షుడు దాసిగానిపల్లి కుళ్లాయప్ప, బహుజన చైతన్య వేదిక అధ్యక్షుడు హై కోర్ట్ అడ్వకెట్ శివరామ కృష్ణ,బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్, వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి తిప్పేస్వామి, నిజవల్లి బాబు న్యాయవాది గోపాల కృష్ణ, రాంప్రసాద్, సాకే కుళ్లాయప్ప, రమేష్ అధిక సంఖ్యలో ,మందలపల్లి గ్రామప్రజలు పాల్గొన్నారు, ఈ సందర్భంగామాజీ శాసన సభ సభ్యులు తిప్పేస్వామి మాట్లాడుతూ నేను దాదాపు ఇరవై సంవత్సరాల కాలం పాటు డాక్టర్ వృత్తిలో ఎన్నో కేసుల్లో పోస్ట్ మార్థం చేశానని కాని ఇక్కడి డాక్టర్లు కాదని నిపులని పిలిపించిన వారు ఇచ్చిన ప్రాథమిక నివేదిక చూస్తుంటే నాకు మాటలు రావటం లేదని ఇంతకన్నా అన్యాయం మరొక్కటి లేదని వెంటనే రి పోస్ట్ మార్టం చేయాలని కేకుంటే మృతి చెందిన కుటుబానికి అన్యాయం జరుగు తుందని ఆవేదన వ్యక్తం చేశారు, సాకే హరి మాట్లాడుతూ విజయ్ భాస్కర్ మృతి కుటుంబ సభ్యులు చెప్పిన విదంగా చూస్తుంటే వందకు వంద శాతం ఇది కుల దూరహంకార హత్యగా బాబీస్తున్నామని మృతుని కుటుంబానికి అండగా మేంముంటామని హత్య మిస్టరి చెందిచే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏలాంటి రాజకీయ ఒత్తిల్లకు తలోగ్గమని అన్నారు .కుళ్లాసప్ప మాట్లాడుతు నేను విజయ్ భాస్కర్ మృతి చెందిన మొదటి రోజు నుంచీ ప్రతి అంశాన్ని గమనిస్తున్నానని కానీ ఎక్కడ న్యాయం జరిగే పరిస్థితి కనిపించడం లేదని కానీ భారత రాజ్యాంగం క్షల్పించిన హక్కుల ద్వారా విజయ్ కుటుంబసనికి న్యాయం చేకూరుస్తామని అన్నారు, శివరామ కృష్ణ మాట్లాడుతు బాధిత కుటుంభానికి అండగా మేముంటామని అవసర మయితే హై కోర్ట్ జడ్జితో విచారణ జరిపించి న్యాయం చేకూరుస్తామని అన్నారు ఇదే నెల 22వ తేదీన మడకశిర నియోజకవర్గం లోని వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతమని కావున అధిక సంఖ్యలో మాదిగలు తరలి రావాలని పిలుపినిచ్చారు.

## అంతర్జాతీయ క్యాండిల్ లైట్ డే దినోత్సవం.

ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భాగ్యలక్ష్మి.

ధర్మవరం మే 17 సీమ వార్త:



ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం అనంతపురం వారి ఆదేశాల మేరకు ఈ రోజు అంతర్జాతీయ క్యాండిల్ లైట్ డే దినోత్సవం కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ధర్మవరం నందు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ భాగ్యలక్ష్మి, శక్తి మైత్రి మహిళా సంఘం స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ని వివరిస్తూ ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవీ.ఎయిడ్స్ తో మరణించిన వారికి నివాళులు అర్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది అందరూ కూడా కొవ్వొత్తులు వెలిగించి వారిని వారికి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమం లో ప్రాజెక్టు మేనేజర్ నవీన్ కుమార్ ,మొబైల్ ఐసిటిసి కౌన్సిలర్ నరేంద్ర ఐసిటిసి కౌన్సెలర్ వనమాల పాల్గొన్నారు అలాగే మండల వినియోగదారు పోరం ధర్మవరం అధ్యక్షుడు చిన్నప్ప మరియు కమిటీ సభ్యులు అందరు పాల్గొన్నారు .

## నీటి సరఫరా కార్మికుల సమ్మె 13వ రోజుకు:జీతాలు రాక ఆకలి కేకలు,



నల్లమాడ:మే17 (సీమవార్త): మండల కేంద్రమైన నల్లమాడలోని సత్యసాయి తాగునీటి పంపు హౌస్ వద్ద తాగునీటి కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం13వ రోజుకు చేరుకుంది.ముందుగా కార్మికులు పంపు హౌస్ ఎదుట మెడకు ఉరితాళ్ళు బిగించుకొని వినూత్న నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. గత ఐదు నెలలుగా జీతాలు అందక కార్మిక కుటుంబాలైన మేము ఆకలితో ఆలుమటిస్తున్న అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని,దీంతో ముఖ్యమంత్రి ఆదేశాలు ఉన్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కార్మికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా బాధలను అర్థం చేసుకొని గత ఐదు నెలల బకాయిపడ్డ వేతనాలు ఇవ్వాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులు నేసే వెంకటేష్,కే.సుధాకర్,బి. చెన్నకేశవులు,బి. శ్రీనివాసులు,కే.శంకర్,యన్. రామాంజనేయులు,టి. సాయినాథ్, పి.రాజశేఖర్ రెడ్డి,సి.రామచంద్రారెడ్డి, ఆర్. మురళీమోహన్, టి.కేశవ,బి. నరేష్, బి.భాస్కర్ ,జి. రామ్మోహన్, ఎస్ఎం.భాష, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష కోట్ల పరిశ్రమ రావడం పుట్టపర్తి ప్రాంతానికి వరం.

.... కూటమి నేతలకు పాలాభిషేకం చేసిన తెలుగు తమ్ముళ్లు.

పుట్టపర్తి మే 17 సీమ వార్త.



పుట్టపర్తి లొ హనుమాన్ కూడలి నందు టీడీపీ నాయకులు కూటమి పెద్దలకు పాలాభిషేకం తొ కృతజ్ఞతలు తెలియజేడం జరిగింది. ప్రపంచ ప్రాకృత గాంచిన పుట్టపర్తి ప్రాంతం లొ 1.ఒక లక్ష కోట్లకు పైగా పెట్టుబడులతో ఇద్దవిమానాల తయారీ కేంద్రం ఇతర అనుబంధ కంపిణీలు ఏర్పాటుకు ఇటీవల భూమి పూజ చేసిన కూటమి పెద్దలకు నరేంద్ర మోడీ కి సీఎం. చంద్రబాబు నాయుడు కి. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి నారా లోకేష్ బాబు కి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చిత్ర పటానికి టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లొ టిఎన్టియుసి. షామీర్ జిల్లా టీడీపీ నాయకులు చింతా దామోదర్ రామాంజినేయులు యశోదమ్మ చెన్నైకృష్టమ్మ కుళ్లాయప్ప నారాయణ తదితరులు పాల్గొని కూటమి పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## విద్యే బలమైన ఆయుధం..!!

-మొదటిపేజీ తరువాయి

విద్యపై దృష్టి సారించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నాణ్యమైన భోజనం, డిజిటల్ విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజన పథకం వంటి సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు."తల్లికి వందనం", విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాల ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. అలాగే సివిల్ సర్వీసుల కోచింగ్‌కు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ా== చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాలల్లో 950 పైన మార్కులు సాధించిన 12 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున ప్రోత్సాహక నగదు అందజేశారు. అదేవిదంగా ప్రభుత్వ పాఠశాలల్లో 580కు పైగా మార్కులు సాధించిన పదో తరగతి నలుగురు విద్యార్థులకు రూ.25 వేల చొప్పున నగదు బహుమతులు అందజేశారు. అదేవిధంగా 508 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున ప్రోత్సాహకాలు అందించారు.ఈ రోజు ప్రతిభా అవార్డులు అందుకుంటున్న విద్యార్థులే రేపటి సమాజానికి ఆదర్శంగా నిలవాలి. ఉన్నత స్థానాలకు చేరుకుని తమ తల్లిదండ్రులు, గురువులు, సమాజానికి గర్వకారణంగా మారాలి" అని మంత్రి సవిత ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు, వివిధ విద్యా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేనాటి వీరుడు ఓబన్న..!!

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వడ్డే ఓబన్న స్వాతంత్ర పోరాటంలో గిరిల్ల యుద్ధ తంత్రంతో బ్రిటిష్ సైన్యాన్ని తుద ముట్టించిన పోరాటయోధుడని కొనియాడారు.అణగారిన వర్గాల హక్కుల కోసం ఓబన్న చేసిన పోరాటం నేటి యువతకు స్పూర్తిదాయకమని అన్నారు. వడ్డెర కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ మంత్రి పల్లె పేర్కొన్నారు. అనంతరం సభలో టిడిపి మాజీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప, ప్రస్తుత జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమప్ప ప్రసంగించారు. వడ్డే ఓబన్న చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, ఆయన సేవలను భావితరాలకు తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబన్న విగ్రహ దాత దేరంగుల రవీంద్ర, మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శులు ఎల్ఐసి నరసింహులు, దేవుళ్ళ మురళి, సామకోటి ఆదినారాయణ, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, జిల్లా వడ్డెర సాధికారిత కన్వీనర్ పల్లపు రవీంద్ర, పల్లపు జయచంద్ర, మల్లెల జయరాం, ఓసిసిసిఐ జాతీయ అధ్యక్షులు గొడ్డువెలగల వెంకటేష్, డిఎస్పీ వేణుగోపాల్, టీడీపి జిల్లా అధికార ప్రతినిధి సోమశేఖర్, వైసిపి రాష్ట్ర నాయకులు రేపన ముని, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లు మస్తానమ్మ, అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు "ఆకుల" సాయం అభినందనీయం.







....ఘనంగా ఉత్తమ విద్యార్థి ప్రతిభా పురస్కారాలు

....హాజరైన సిబిఐ మాజీ జేడీ జేడి లక్ష్మీనారాయణ

....రాష్ట్ర సమాచార కమిషనర్ గాజుల ఆదేన్న.

అనంతపురం మే 17 సీమ వార్త.

అనంతపురం నగరం ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్ నందు ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏపీ ఎస్ ఎఫ్, ఏపీ వైఫ్, ఇన్స్పైర్ సంయుక్తంగా నిర్వహించిన ఉత్తమ ప్రతిభా పురస్కారాల వేడుకలలో భాగంగా అనంతపురం జిల్లాలో 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 472 మంది విద్యార్థులకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కుల మతాల అతీతంగా ప్రతిభా ఆధారంగా అవార్డులు ఇవ్వడం విద్యార్థుల ప్రోత్సహించడం చాలా గొప్ప విషయమని ఆకుల రాఘవేంద్ర గారినీ ప్రశంసించడం జరిగింది.విద్యార్థుల కష్టపడి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషనర్ ఆదెన్న మాట్లాడుతూ జిల్లాలో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం విద్యార్థుల ప్రోత్సహించడం మంచి పరిణామని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ నెంబర్ వెంకటప్ప మాట్లాడుతూ ఈరోజు ప్రతిభకు నిజమైన పట్టాభిషేకం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆకుల రాఘవేంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం ప్రతిపాదనంగా మాత్రమే అవార్డ్స్ ఇవ్వాలని నిశ్చయించి ప్రతి సంవత్సరం జరుగు తొందన్నారు.ఉత్తమ ప్రతిభ విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్తో పాటు ఉచితంగా మెటీరియల్ ,ఒక మొక్కను ఇస్తూ విద్యార్థులును తల్లిదండ్రులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి టి సి ఏఎస్పీ మల్లికార్జున వర్మ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు పద్మజ, ప్రముఖ గాయకులు లెనిన్ బాబు , సుంకు వేణుగోపాల్ , అనంత రాముడు , తేజేశ్వర్ రెడ్డి, యువ నాయకులు రమేష్, సింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు, ఇన్స్పైర్ కన్వీనర్ జిలాన్ భాష , ఏపీ ఎస్ ఎఫ్ నాయకులు గురుసాయి ,శివ, నదీమ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు. .

# యువతకు ఉత్సాహం నింపిన... జ్వాలా క్రికెట్.











.... యువత మొబైల్ ఫోన్ లకే కాకుండా క్రీడల పై దృష్టి సారించాలి.

..... పిలుపునిచ్చిన... టిడిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మల అంబరీష్.

..... జ్వాలా పెయింట్స్ నిర్వాహకుల ఆధ్వర్యంలో టోర్నమెంట్ ఫైనల్.

..... నిమ్మల అంబరీష్ మీదుగా విజేతలకు బహుమతులు అందజేత.

గోరంట్ల మే 17 సీమ వార్త.

గోరంట్ల మండలంలో ఈరోజు జ్వాలా పెయింట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఎంతో ఘనంగా, ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లితెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మల అంబరిష్ హాజరై యువతలో మరింత ఉత్సాహాన్ని నింపారు. టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన జట్టుకు కప్‌తో పాటు రూ.30,000 నగదు బహుమతిని నిమ్మల అంబరీష్ అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే రన్నర్ జట్టుకు కూడా కప్ మరియు ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. అనంతరం అంబ్రిష్ అన్న గారు యువకులతో కలిసి కొద్దిసేపు క్రికెట్ ఆడగా, అక్కడి వాతావరణం మరింత సందడిగా మారింది. యువకులు ఎంతో ఆనందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, యువత మొబైల్ ఫోన్లకే పరిమితం కాకుండా క్రీడల వైపు అడుగులు వేయాలని, ఆరోగ్యకరమైన జీవన విధానానికి స్పోర్ట్స్ ఎంతో అవసరమని సూచించారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని తెలిపారు.యువత ఉత్సాహం... క్రీడాస్ఫూర్తి... గ్రామీణ ప్రతిభకు మరో అద్భుత వేదికగా ఈ టోర్నమెంట్ నిలిచింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాభిమానులు, గ్రామ పెద్దలు మరియు భారీ సంఖ్యలో యువకులు పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

# అభివృద్ధిలో... సత్యన్న, శ్యాం ప్రసాద్‌లు ఒకటైతే..!!

....నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష..... కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తో మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష.

....త్వరలో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్, ఆయుర్వేద కళాశాలల భూమిపూజ కార్యక్రమం.

.....ప్రధాని మోదీ సహకారంతో ధర్మవరానికి పారిశ్రామిక పార్క్ లక్ష్యం.

....ప్రజల అవసరాలే ప్రభుత్వానికి అజెండా....కమ్యూనిటీ హాళ్లు, మహాప్రస్థానాల నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలి.

.....జల్ జీవన్ మిషన్ పనులు వేగంగా పూర్తి చేయాలి.

మంత్రి సత్యకుమార్ యాదవ్.





**ధర్మవరం, మే 17 సీమ వార్త :** ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మౌలిక వసతులు మరింత మెరుగ్గా అందేలా కార్యాచరణ రూపొందించడంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, శనివారం సాయంత్రం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తో కలిసి ధర్మవరం ఆర్ అండ్ బి బంగ్లాలో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలను ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ముఖ్యంగా ధర్మవరం చేనేత రంగ అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ అంశంపై సమగ్ర చర్చ జరిగింది. ఈ సందర్భంగా చేనేత కార్మికులు, పట్టు పరిశ్రమ ప్రతినిధులు, సంబంధిత వర్గాలతో అవగాహన సమావేశాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. త్వరలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చేనేత రంగానికి ఆధునిక మౌలిక వసతులు కల్పించి ధర్మవరాన్ని మరింత బలమైన టెక్స్టైల్ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారంపై కూడా మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించారు. తాగునీటి కోసం సిద్ధం చేసిన రూ.1.16 కోట్లు, రూ.2.27 కోట్ల ప్రతిపాదనలకు అత్యవసరంగా నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌ల వద్ద అందుబాటులో ఉన్న నిధులను తాగునీటి అవసరాలకు వినియోగించాలని చెప్పారు. జల్ జీవన్ మిషన్ పనులను వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాలకు శుద్ధమైన తాగునీరు అందించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి అవసరమైన భూముల గుర్తింపు, అంచనాల తయారీపై కూడా చర్చించారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా సామాజిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి పేర్కొన్నారు. సీబీఆర్ డ్యామ్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఆర్ అండ్ ఆర్ అంశాలపై సమీక్షిస్తూ నిర్వాసితులకు నష్టపరిహారం అందేలా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. ముంపు గ్రామాల్లో ఇప్పటికీ పూర్తి స్థాయిలో మౌలిక వసతులు లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి గారు రోడ్లు, వీధి దీపాలు, పాఠశాలలు తదితర సదుపాయాలను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మరిమాకులపల్లి ప్రాంతంలో హైస్కూల్ తరగతులను ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై కూడా సమావేశంలో చర్చించారు. కొత్త శ్మశానవాటిక కోసం భూమి కేటాయింపుతో పాటు ప్రస్తుతం ఉన్న శ్మశానవాటికకు రహదారి నిర్మాణం, ఆధునీకరణ పనుల కోసం అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పట్టణంలో పారిశుధ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్కులు, ఓపెన్ జిమ్‌లు ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ధర్మవరం చెరువు సుందరీకరణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని మంత్రి గారు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో డివైడర్ల ఎత్తు పెంపు, గోడల నిర్మాణం, ఓపెన్ గ్రౌండ్‌ల అభివృద్ధి, పట్టణ సౌందర్యవత్కరణకు సంబంధించి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కదిరి రైల్వే గేట్ ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో బస్ షెల్టర్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సూచించారు.